ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మునుపటి తరాల వారి కంటే పెద్ద కలలు కానాలనీ, ప్రపంచంలోనే అగ్రగామి కన్సల్టింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువతకు పిలుపునిచ్చారు.

2. విద్యాసంస్థలు పాఠ్యాంశాలే కాక ప్రజాస్వామిక విలువలను కూడా బోధించాలని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

3. న్యూఢిల్లీలో ఒక పీజీ భవంతి కూలిపోయిన దుర్ఘటనలో ఒక వ్యక్తి మరణించాడు, అనేకమంది గాయపడ్డారు.

4. సాత్విక్ సాయి రాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ టైటిల్ గెలుచుకున్నారు.

------------------------------

**DAY PM - SRCC ADDRESS**

భారతీయులు పెద్ద కలలు కనాలని, ముందుండి దేశాన్ని నడిపించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భారతీయ మేధావులు ప్రపంచంలోని అగ్రశ్రేణి కంపెనీలను నడిపిస్తున్నప్పుడు, భారతీయ సంస్థలు కూడా ప్రపంచాన్ని నడిపించగలవని ఆయన అన్నారు. న్యూఢిల్లీలోని శ్రీ రామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్సీసీ) శతజయంతి వేడుకల్లో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరవై ఒకటో శతాబ్దపు యువత ఉన్నతాశయ స్ఫూర్తిని ప్రోత్సహిస్తూ, వారు యూనికార్న్‌లను నిర్మించడంలో, డ్రోన్ టెక్నాలజీలో

ఆవిష్కరణలు చేయడంలో, అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిష్కారాలను సృష్టించడంలో చూపుతున్న చొరవను ప్రధాని కొనియాడారు.

**BYTE-NARENDRA MODI**

మునుపటి తరాల కంటే మరింత పెద్ద కలలు కనాలని యువతను కోరిన ప్రధాని, ప్రపంచాన్ని నడిపించగల గ్లోబల్ కన్సల్టింగ్, అకౌంటింగ్, ఫైనాన్షియల్ లీగల్ సంస్థలను నిర్మించాలని వారికి సవాలు విసిరారు. భారతదేశ విధానాల గతిశీలతను, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా దాని హోదాను ఇప్పుడు ప్రపంచం ప్రశంసిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ వాణిజ్య అడ్డంకుల మధ్య ఏడు పాయింట్ ఎనిమిది శాతం త్రైమాసిక వృద్ధిని సాధించడం భారతదేశ అంతర్గత సామర్థ్యాన్ని నిరూపిస్తోందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశాన్ని భారీ దిగుమతిదారు నుండి అగ్రగామి ఎగుమతిదారుగా మార్చడంలో మేక్ ఇన్ ఇండియా చొరవ సాధించిన విజయాన్ని కూడా ఆయన కొనియాడారు. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు ఇప్పుడు రెండున్నర లక్ష కోట్ల రూపాయలను మించగా, దేశీయ రక్షణ ఉత్పత్తి దాదాపు రెండు లక్ష కోట్ల రూపాయల ఆల్-టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుందని ఆయన చెప్పారు. రెండు వేల పద్నాలుగు-పదిహేనులో కేవలం ఆరు నుండి ఏడు వందల కోట్ల రూపాయలుగా ఉన్న రక్షణ ఎగుమతులు ఇప్పుడు నలభై వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని మోదీ పేర్కొన్నారు.

**BYTE-NARENDRA MODI**

తాను చిన్న సులభమైన లక్ష్యాలతో నడిచే వ్యక్తి కాదని, దేశం కోసం భారీ లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించడం కోసం తన మనసు, ప్రాణం పెట్టి పనిచేసే వ్యక్తినని మోదీ వ్యాఖ్యానించారు

**NSD**

-------------------------

**VP-GOLDEN JUBILEE**

విద్యాసంస్థలు విద్యార్థులను కేవలం ఉద్యోగాల కోసం సిద్ధం చేయడానికే పరిమితం కాకుండా, ప్రజాస్వామ్యానికి సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడంపై దృష్టి పెట్టాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ చెప్పారు. ఈరోజు గౌహతిలోని గీతానగర్ కళాశాల స్వర్ణోత్సవ

వేడుకలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ, దేశ పురోగతికి నాణ్యమైన విద్య, పరిశోధనలు నైతిక ప్రవర్తన ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉమ్మడి సమాజంలో ఉన్నత విద్యలో మహిళల పెరుగుతున్న విజయాలను ప్రస్తావిస్తూ, దీనిని ఒక స్వాగతించదగిన పరిణామంగా నారి శక్తికి ప్రతీకగా అభివర్ణించారు. మహిళలకు సరైన విద్యను, అవకాశాలను అందించడం ద్వారా వారు స్వయంశక్తితో నిలదొక్కుకోగలరని, అదే నిజమైన సాధికారత అని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బ తీస్తాయని, కుటుంబం సహాయంతో యువత వాటికి దూరంగా ఉంటూ, ఉజ్వలమైన భవిష్యత్తు కోసం కృషి చేయాలని రాధాకృష్ణన్ చెప్పారు.

**S/B – CP RADHAKRISHNAN**

**NSD**

---------------------------

**ENVIRONMENT MINISTER – BIODIVERSITY**

స్థానిక జీవవైవిధ్యం సాంప్రదాయ పరిజ్ఞానాన్ని డాక్యుమెంట్ చేయడానికి స్థానిక స్థాయి ప్రణాళిక ఎంతో అవసరమని కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. చండీగఢ్‌లో రాష్ట్ర జీవవైవిధ్య బోర్డులు (ఎస్‌బీబీలు) కేంద్రపాలిత ప్రాంతాల జీవవైవిధ్య కౌన్సిళ్ల (యూటీబీసీలు) 16వ జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, పీపుల్స్ బయోడైవర్సిటీ రిజిస్టర్‌లు స్థానిక సంస్థలకు ప్రణాళికా ఉపకరణాలుగా రూపాంతరం చెందాలని, తద్వారా స్థానిక జీవవైవిధ్యం దానికి సంబంధించిన సాంప్రదాయ పరిజ్ఞానంపై సమాచారం ఒక చోట పొందుపరచి, స్థానిక ప్రణాళికల సుస్థిర అభివృద్ధి జరపగలుగుతామని పేర్కొన్నారు. జీవవైవిధ్య (సవరణ) చట్టం, 2023 జీవవైవిధ్య నిబంధనలు, 2024 సవరించిన ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు తమ నిబంధనలు, సంస్థాగత యంత్రాంగాలు అమలు ప్రక్రియలను మార్చుకోవాలని యాదవ్ కోరారు. తన ప్రసంగంలో మిషన్ లైఫ్, ఏక్ పెడ్ మా కే నామ్, అమృత్ సరోవర్ గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు.

**NSD**

---------------------------

**NEW DELHI BUILDING COLLAPSE**

న్యూఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో ఈ మధ్యాహ్నం ఒక బహుళ లయొులతొనల భవనం కుప్పకూలింది. న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బాననలదుయద్యల బుబలిలలనల ప్రకారం, చికిత్స నిమిత్తం నలుగురు వ్యక్తులను ఆసుపత్రికి తీసుకురాగా వారిలో ఒకరు అప్పటికే మృతి చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది మరొకరు డిశ్చార్జ్ అయ్యారు. కాగా, ఇప్పటివరకు ఆరుగురు వ్యక్తులను రక్షించి ఆసుపత్రులకు తరలించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఆ భవనం నలబై నుండి యాబై సంవత్సరాల నాటిదని, ఈ సంఘటన జరిగినప్పుడు భవనంలోని బేస్‌మెంట్‌లో కొన్ని మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఆ ప్రాంతంలో సహాయక చర్యల కోసం ఢిల్లీ అగ్నిమాపక శాఖ పద్దెనిమిది ఫైర్ టెండర్లను మోహరించింది. ఢిల్లీ పోలీసులు, ఢిల్లీ అగ్నిమాపక శాఖ ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (డీడీఎంఏ)తో సహా సంబంధిత ఏజెన్సీలన్నీ పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు ఆదేశించారు. ప్రభావితమైన ప్రతి ఒక్కరి భద్రత కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యగా పక్కనే ఉన్న భవనాన్ని కూడా ఖాళీ చేయించామని, చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా రక్షించడానికి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేఖా గుప్తా సోషల్ మీడియా పోస్టులో తెలిపారు.

**NSD**

**-------------------------**

**REV. SHAH GOA VISIT CALLED OFF**

న్యూఢిల్లీలోని సత్య నికేతన్‌లో బహుళస్థల పీజీ వసతి భవనం కుప్పకూలిన ప్రమాదం నేపథ్యంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒక రోజు ముందే గోవా నుండి ఢిల్లీకి బయలుదేరారు. నిన్న గోవాకు చేరుకున్న షా, ఈరోజు హోంమంత్రిత్వ శాఖ సమావేశానికి హాజరయ్యారు నార్కోటిక్స్ పై విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. ఢిల్లీలో జరిగిన ప్రమాదం నేపథ్యంలో గోవా బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు.

**NSD**

**-------------------------**

**RAJNATH-SRI LANKA VISIT**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ నెల 8 నుండి 10 వరకు శ్రీలంకలో అధికారికంగా పర్యసించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీలంక నాయకత్వంతో ఆయన సంప్రదింపులు జరుపుతారని, కొలంబోలోని భారతీయ ప్రవాసులతో ముచ్చటిస్తారని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే రక్షణ శాఖ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు చెందిన సీనియర్ అధికారులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందానికి ఆయన నాయకత్వం వహిస్తారు. శ్రీలంకలో శ్రీ సింగ్ పర్యటన బలమైన సముద్ర రక్షణ భాగస్వామ్యంతో సహా పరస్పర ప్రయోజనకరమైన రంగాలలో సాంప్రదాయకంగా బలమైన స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరుస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**EVE. US - IRAN CONFLICT**

పశ్చిమాసియాలో పెరుగుతున్న సైనిక ఘర్షణల మధ్య ఇరాన్ అమెరికా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఇరాన్ కి చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తమ ఏరోస్పేస్ దళాలు అనేక బాలిస్టిక్ క్షిపణులతో ఒక అమెరికా విమాన వాహక నౌకను ఒక డిస్ట్రాయర్‌ను లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపింది. ఆ నౌకలు ఇరాన్‌పై నావికా దిగ్బంధంలో పాల్గొన్నాయని ఐఆర్‌జీసీ ఆరోపించింది. అంతకు ముందు రోజు ఇరాన్ ట్యాంకర్లపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిగినట్లు ఇరాన్ పేర్కొంది. కాగా, అమెరికా బలగాలు మూడు ఇరాన్ క్రూడ్ ఆయిల్ క్యారియర్‌లపై దాడి చేశాయని అమెరికా సెంట్రల్ కమాండ్ నిన్న తెలిపింది.

**NSD**

---------------------------

**REV. BADMINTON - CHINA MASTERS**

చైనాలోని షెంజెన్‌లో జరిగిన చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారతదేశానికి చెందిన సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి చిరాగ్ శెట్టి జోడీ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. చైనాకు చెందిన హి జి టింగ్ రెన్ జియాంగ్ యు జంటపై ఫైనల్ పోరులో 11-21,

21-13, 21-17 తేడాతో విజయం సాధించిన భారత జోడీ, చైనా మాస్టర్స్‌లో భారతదేశానికి మొట్టమొదటి టైటిల్‌ను దక్కించుకుంది.

**NSD**

**-------------------------**

**DAY PM - SRCC ADDRESS:** Prime Minister Narendra Modi has called upon Indians to dream big and lead from the front, saying that if Indian talent can lead the world's top companies, Indian enterprises can also lead the world. Mr Modi made these remarks while addressing the gathering at the centenary celebrations of Shri Ram College of Commerce (SRCC) in New Delhi. Encouraging the ambitious spirit of the 21st-century youth, the Prime Minister celebrated their drive to build unicorns, innovate in drone technology, and create cutting-edge AI solutions. Mr Modi urged the youth to dream even bigger than previous generations, challenging them to build global consulting, accounting, financial, and legal firms that can lead the world. **BYTE-NARENDRA MODI** The Prime Minister also highlighted that the world now praises India's policy dynamism and its status as the fastest-growing major economy. He asserted that achieving a 7.8 percent quarterly growth amid the West Asia war and global trade hurdles demonstrates India's intrinsic capability. **BYTE-NARENDRA MODI** The Prime Minister also celebrated the success of the Make in India initiative in transforming the nation from a massive importer to a leading exporter. During his address, he shared that smartphone exports now exceed 2.5 lakh crore rupees, while domestic defense production has hit an all-time high of nearly 2 lakh crore rupees. Mr Modi also noted that the defence exports which were just 600 to 700 crore rupees in 2013-14 has reached 40 thousand crore rupees now. Mr Modi affirmed that he is not a person who walks with small and easy goals but a person who sets huge targets for the country and put his heart and soul into achieving them.

**VP-GOLDEN JUBILEE:** Vice President C. P. Radhakrishnan has stressed that educational institutions must go beyond preparing students for careers and focus on creating responsible citizens for democracy and society. Addressing the Golden Jubilee celebrations of Geetanagar College in Guwahati today, he said quality education, research, and character building are essential for the nation's progress. The Vice President highlighted the growing achievements of women in higher education, describing it as a welcome transformation and a reflection of Nari Shakti. He noted that

providing women with the right education and opportunities enables them to stand on their own feet, which constitutes true empowerment.

**ENVIRONMENT MINISTER – BIODIVERSITY:** Union Environment Minister Bhupender Yadav has called for local-level planning imperative for documenting local biodiversity and traditional knowledge. Speaking at the 16th National Meet of the State Biodiversity Boards (SBBs) and Union Territory Biodiversity Councils (UTBCs) at Chandigarh, the Minister said People's Biodiversity Registers should evolve into dynamic planning instruments for local bodies, enabling information on local biodiversity and associated traditional knowledge to contribute to local planning and sustainable development. Mr. Yadav urged States and Union Territories to align their rules, institutional mechanisms and implementation processes with the amended framework of Biological Diversity (Amendment) Act, 2023 and the Biological Diversity Rules, 2024. In his address, he highlighted India's long-standing environmental ethos and referred to initiatives like Mission LiFE, Ek Ped Maa Ke Naam, Amrit Sarovar and the Green Credit Programme.

**NEW DELHI BUILDING COLLAPSE:** A multi-storey building collapsed in the Satya Niketan area of New Delhi **this afternoon. According to the All India Institute of Medical Sciences (AIIMS) New Delhi, four persons were brought to the Trauma Centre for treatment. Of them, one person was brought dead, two persons are in critical condition and one was discharged. Meanwhile, the Delhi Police has said that six persons have been rescued so far and shifted to hospitals. The Police said during the local enquiry it was revealed that the building was 40 to 50 years old and some repair work was underway in the basement of the building when the incident happened. The Delhi Fire Service has deployed 18 fire tenders for the relief and rescue work at the location.** Delhi Lieutenant Governor Taranjit Singh Sandhu has directed all concerned agencies, including the Delhi Police, Delhi Fire Service, and Delhi Disaster Management Authority (DDMA) to work in complete coordination to ensure swift rescue efforts on the ground. In a social media post, Mr Sandhu said that the situation is being closely monitored and it will be ensured that every possible support

reaches those in need. He also prayed for the safety and well-being of everyone affected. Chief Minister Rekha Gupta in a social media post said that an adjacent building has also been vacated as a precautionary measure and every possible effort is being made to safely rescue those trapped and provide immediate assistance to affected families.

**REV. SHAH GOA VISIT CALLED OFF:** Union Home Minister Amit Shah has left Goa for Delhi, a day ahead of his scheduled departure, following the mishap in Delhi where a multi-storey PG accommodation building collapsed at Satya Niketan. Shah arrived in Goa yesterday and attended a Home Ministry meeting and addressed a press conference on narcotics today. His scheduled programme at the Goa BJP headquarters was called off in the wake of the Delhi mishap.

**RAJNATH-SRI LANKA VISIT:** Defence Minister Rajnath Singh will be on an official visit to Sri Lanka from $8^{th}$ to $10^{th}$ of this month. The Ministry of Defence said that Mr Singh will hold consultations with the leadership of Sri Lanka and interact with the Indian diaspora in Colombo during the visit. He will also lead a high-level delegation comprising senior officials from the Ministry of Defence and the Ministry of External Affairs. The Ministry said that Mr Singh's visit to Sri Lanka will further strengthen the traditionally strong and friendly bilateral relations in mutually beneficial areas including a strong maritime and defence partnership.

**EVE. US - IRAN CONFLICT:** Tensions between Iran and the United States continue to escalate, with both sides carrying out strikes against each other amid growing military confrontation in the region. Iran's Islamic Revolutionary Guard Corps (IRGC) today said that its aerospace forces had targeted a US aircraft carrier and a destroyer with several ballistic missiles. The IRGC claimed the vessels had harassed Iranian ships and participated in a naval blockade against Iran. Meanwhile, US Central Command yesterday said that US forces had struck three Iranian crude-oil carriers.

**REV. BADMINTON - CHINA MASTERS:** In Badminton, Indian pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty clinched the men's doubles **title** at the China Masters in Shenzhen today. The Indian duo defeated China's He Ji Ting and Ren Xiang Yu 11-21, 21-13, 21-17 in the summit clash to secured India's first-ever **title** at the China Masters.